క్లుప్తంగా

కువ్వాడమ్మ జాతర



అమ్మవారిని ఊరేగిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం: మండలంలోని గొంచిరెడ్డిపల్లిలో కువ్వాడమ్మ జాతర మంగళవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారిని గ్రామంలో ఊరేగించారు. అనంతరం ఆలయం వద్ద పోతురాజుల గావు మహోత్సవం నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఎస్ఐ పరుశురాముడు సిబ్బందితో కలసి బందోబస్తు నిర్వహించారు.

ప్లాస్టిక్ వాడితే కఠిన చర్యలు

కళ్యాణదుర్గం: కిరాణా, గార్మెంట్స్ తదితర దుకాణాల్లో ప్లాస్టిక్ వాడితే కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ హరి హెచ్చరించారు. పట్టణంలోని పలు దుకాణాల్లో మంగళవారం ప్లాస్టిక్ వాడకంపై తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా పలు దుకాణాల్లో ప్లాస్టిక్ వాడకాన్ని గుర్తించి యజమానులకు అపరాధ రుసుం విధించారు. శానిటేషన్, పర్యావరణ కార్యదర్శులు, మున్సిపల్ మేస్త్రీ, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

గజ వాహనంపై శ్రీవారు



బొమ్మనహాళ్: మండల కేంద్రంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో బ్రహోత్సవాల్లో భాగంగా మూడో రోజు మంగళవారం స్వామి గజ వాహనంపై దర్శనమిచ్చారు. ఉదయం నుంచి శ్రీవారికి వేద పండితుల ఆధ్వర్యంలో జలాభిషేకం, పంచామృతాభిషేకం అన్నసంతర్పణ కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం గజవాహనంలో శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాలను పల్లకిల్లో ఉంచి గ్రామంలో ఊరేగించారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఫణీశ్వరస్వామి ఆరాధనోత్సవం



అలంకరణలో ఫణీశ్వరస్వామి

కళ్యాణదుర్గం: పట్టణ సమీపంలోని పూర్ణానంద ఆశ్రమంలో పూర్ణానంద స్వామి శిష్యుడు ఫణీశ్వర స్వామి మూడో ఆరాధన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో శిష్య బృందం, భక్తులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

రాయదుర్గం: జాతీయ న్యాయసేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు కోర్టు ఆవరణలో మే 13న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్టు రాయదుర్గం జూనియర్ సివిల్ జడ్జి ఎస్.లావణ్య మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. లోక్ అదాలత్‌లో క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, రెవెన్యూ కేసులను స్వీకరిస్తామన్నారు. కక్షిదారులు వకీలు ద్వారా లేదా నేరుగా మండల న్యాయసేవా సమితి రాయదుర్గం జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో సంప్రదించాలన్నారు.

ఇద్దరికి గాయాలు

కణేకల్లు: చీకట్లో ఆగిఉన్న టిప్పర్‌ను ఢీ కొన్న ఘటనలో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. మండలంలోని ఎస్.హనుమాపురం–నింబగల్లు మార్గమధ్యంలో ఓ టిప్పర్ బ్రేక్ డౌన్ కావడంతో డ్రైవర్ రోడ్డుపక్కనే ఆపేశాడు. ఈ క్రమంలో ఉరవకొండ నుంచి స్వగ్రామానికి బైక్‌లో వస్తున్న సొల్లాపురం వాసి ఛేత్రగుడి (58) బలంగా ఢీ కొని టిప్పర్ కింద దూసుకెళ్లాడు. మళ్లీ అరగంటకు సర్వశిక్ష అభియాన్‌లో ఇంజనీరింగ్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న గరుడచేడు రవి (29) అనంతపురం నుంచి ఊరికి స్కూటీలో వస్తూ టిప్పర్‌ను ఢీ కొన్నాడు. వా పరిస్థితి చాలా విషమంగా ఉంది. ప్రస్తుతం వీరు అనంతపురం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు ఎస్ఐ దుగ్గిరెడ్డి తెలిపారు.

తక్షణసాయం అందజేత



బాధితులకు నగదును అందజేస్తున్న దృశ్యం

బొమ్మనహాళ్: మండలంలోని బొల్లనగుడ్డం గ్రామానికి చెందిన చాకలి బొజ్జేప్ప గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలుసుకున్న సర్పంచ్ గాదిలింగ బాధిత కుటుంబ సభ్యులను మంగళవారం పరామర్శించారు. అనంతరం వైఎస్సార్ బీమా పథకం ద్వారా తక్షణ సాయం రూ. 10 వేలు నగదును బాధిత కుటుంబానికి అందజేశారు. మిగలిన మొత్తం త్వరలో బ్యాంకు ఖాతాలోకి జమ అవుతుందన్నారు. పంచాయతీ కార్యదర్శి లోకేష్, వెల్ఫేర్ అసిస్టెంట్ సర్మస్, వలంటీర్ పాల్గొన్నారు.

సంక్షేమ సారథిని ఆశీర్వదించండి

- 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమంలో మంత్రి ఉషశ్రీచరణ్



కంబదూరు: గుద్దెళ్ల గ్రామంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం పోస్టర్ అందజేస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్

కంబదూరు/గుమ్మఘట్ట/వజ్రకరూరు/బెళుగుప్ప/బ్రహ్మసముద్రం: ప్రజారంజక పాలనను అందిస్తున్న సంక్షేమ సారథి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశీర్వదించి రెండోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీచరణ్ పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని గుద్దెళ్ల గ్రామంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి జగనన్న పాలనలో సంక్షేమ పథకాల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రస్తుత జగనన్న ప్రభుత్వానికి, గత చంద్రబాబు ప్రభుత్వానికి ఉన్న వ్యత్యాసాలను ప్రజలకు వివరించారు. మంత్రి మాట్లాడుతూ ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా, మరింత అభివృద్ధి జరగాలన్నా మరోసారి జగనన్నకు సీఎంగా అవకాశం ఇవ్వాలన్నారు. మోసకారి చంద్రబాబును నమ్మవద్దని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర జానపద, సృజనాత్మక అకాడమీ డైరెక్టర్ బాబురెడ్డి, జెడ్పీటీసీ గుద్దెళ్ల నాగరాజు, బీసీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి గోవింద్, సర్పంచ్ బాపూజీ, సచివాలయాల మండల కన్వీనర్ సాకే గంగాధర్, నాయకులు కదిరిదేవరపల్లి హనుమంతరాయుడు, ఐపార్సుపల్లి వెంకటేశులు, శంకర్‌రెడ్డి, బయన్న, కర్రెన్న, గంగాధర్, రామప్ప, గోవిందప్ప, బాబు, చినన్న, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

- గుమ్మఘట్ట మండలంలోని కోనాపురం గ్రామంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బీటీపీ గోవిందు, సర్పంచ్ జయమ్మ, రైతు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు నాగిరెడ్డి, ఎంపీటీసీ పద్మ, నాయకులు నారాయణరెడ్డి, హనుమంతు, గిరిరెడ్డి, కాటీ వన్నూరుస్వామి, ఈశ్వరరెడ్డి, వన్నూరుస్వామి, తిప్పేస్వామి, అంజినేయ, హంపమ్మ,దేవరాజు తదితరులు పాల్గొన్నారు.
- వజ్రకరూరు మండలంలోని తట్రకల్లు, కమలపాడు లో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఎల్‌ఓ తేజేశ్వరరెడ్డి, వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ కార్యదర్శి వీరభద్రగౌడ్, నాయకులు ప్రకాష్‌రెడ్డి, రమేష్, షఫి తదితరులు పాల్గొన్నారు.
- బెళుగుప్ప మండలంలోని రామసాగరం, రమనేపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్, మండల జేసీఎస్ కన్వీనర్ రామాంజనేయులు, జెడ్పీటీసీ మమత, సర్పంచ్‌లు రామకృష్ణమ్మ, రమేష్, నాయకులు త్రిలోక్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్లు ధనుంజయ, కేశవరెడ్డి, గోవిందరెడ్డి, ఎంపీటీసీ వీరబొమ్మ తదితరులు పాల్గొన్నారు.
- బ్రహ్మసముద్రం మండలంలోని వేపులపర్తి గ్రామంలో నిర్వహించిన జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బసవరాజు, ఎంపీటీసీ బూసప్ప, సర్పంచ్ రంగప్ప, నాయకులు మంజునాథ, తిప్పారెడ్డి, ఎల్లప్ప, శరణప్ప తదితరులు పాల్గొన్నారు.



గుమ్మఘట్ట: కోనాపురం గ్రామంలో ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న నాయకులు



బెళుగుప్ప: రామసాగరం గ్రామంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

అవగాహనతోనే అగ్ని ప్రమాదాల నివారణ



కళ్యాణదుర్గం: అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న ఫైర్ అధికారులు



ఉరవకొండ: పెట్రోల్ బంకు వద్ద అగ్నిమాపక సిబ్బంది డెమో ఇస్తున్న దృశ్యం



రాయదుర్గంటౌన్: ఆర్టీసీ సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న ఫైర్ ఆఫీసర్ ఆదిశేషయ్య

కళ్యాణదుర్గం: అవగాహనతోనే అగ్ని ప్రమాదాల నివారణ సాధ్యమని ఫైర్ ఆఫీసర్ నజీర్ అహమ్మద్ అన్నారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో మంగళవారం అగ్నిమాపక శాఖ వారోత్సవాల్లో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ కార్మికులకు వేసవిలో సంభవించే అగ్ని ప్రమాదాల నివారణపై వివరించారు. ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. ప్రమాద వశాత్తు అగ్ని ప్రమాదం జరిగితే ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా తీసుకోవాల్సిన సహాయక చర్యలపై ప్రయోగాత్మంగా వివరించారు. కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం రామచంద్ర, ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు.

ఉరవకొండ: పెట్రో బంకుల వద్ద అగ్నిప్రమాదాలపై సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఉరవకొండ అగ్నిమాపక శాఖ అధికారి భీమలింగయ్య సూచించారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉరవకొండ పట్టణంలోని సత్తెప్ప పెట్రోల్ బంకు వద్ద డెమో చేసి సిబ్బందికి వివరించారు.

రాయదుర్గంటౌన్: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా మంగళవారం ఫైర్ ఆఫీసర్ ఆదిశేషయ్య, సిబ్బంది ఆధ్వర్యంలో ఆర్టీసీ డిపో ఆవరణలో మాక్ డ్రిల్ నిర్వహించారు. అనంతరం ఆర్టీసీ మైదానంలో జరిగిన ఫైర్ విన్యాసాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

కణేకల్లు: మండలంలోని ఎస్.హనుమాపురంలో బుధవారం ఉదయం 6.30 గంటలకు రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించనున్నట్లు పీఏసీఎస్ అధ్యక్షుడు పైనేటి తిమ్మప్పచౌదరి మంగళవారం తెలిపారు. అలాగే మధ్యాహ్నం 12.10 గంటలకు గ్రామ సచివాలయ భవనం ప్రారంభిస్తారన్నారు. విప్‌తోపాటు జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఎంపీ తలారి రంగయ్య హాజరవుతారన్నారు. మండలంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు.

ఉరవకొండ రూరల్: మండలంలోని ఆమిద్యాల గ్రామంలో మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 7 గంటలకు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్టు వైఎస్సార్‌సీపీ రూరల్ మండల కన్వీనర్ వెలిగొండ నరసింహులు మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, గృహసారథులు, ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

'లోకేష్ నోరు అదుపులో పెట్టుకోవాలి'

వజ్రకరూరు: దళితుల మనోభావాలను దెబ్బతీసేలా మాట్లాడిన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెంటనే క్షమాపణ చెప్పాలని వైఎస్సార్‌సీపీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీపీ తిప్పయ్య, ఉపసర్పంచు లక్ష్మి, వైఎ స్సార్‌సీపీ నాయకులు రామాంజనేయులు, ఎర్రిస్వామి, కాంట్రాక్టర్ ఓబుళేసు, కొల్లప్ప, తలారి ఓబుళేసు, వన్నురుస్వామి తదితరులు మాట్లాడారు. ఇటీవల కర్నూలు పర్యటనలో భాగం లోకేష్ దళితులపై వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం తోపాటు అసభ్యంగా మాట్లాడటాన్ని వారు ఖండించారు. లోకేష్ నోటిని అదుపులో పెట్టుకోకపోతే దళితులు తిరగబడతారని హెచ్చరించారు. ఆయన తండ్రి చంద్రబాబు కూడా దళితులుగా పుట్టాలని ఎవరైనా కోరుకుంటారా అంటూ గతంలో మాట్లాడారని గుర్తుచేశారు.

కూడేరు సొసైటీ అధ్యక్షుడిగా గంగాధర్

ఉరవకొండ(కూడేరు): కూడేరు సొసైటీ బ్యాంకు అధ్యక్షుడిగా మండలంలోని కొర్రకోడుకు చెందిన వడ్డే గంగాధర్ నియమితులయ్యారు. అదేవిధంగా డైరెక్టర్లుగా గొటుకూరుకు చెందిన హనుమంతరెడ్డి, మరుట్ల-3వ కాలనీకు చెందిన సత్యనారాయణ నియమితులైయ్యారు. ఈమేరకు సొసైటీ బ్యాంకు ఉన్నతధికారుల నుంచి మంగళవారం వారికి ఉత్తర్వులు అందాయి. దీంతో వారు ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డిని అనంతపురంలోని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసారు. తమ ఎంపికకు కృషి చేసినందుకు పుష్పగుచ్ఛాలు అందచేసి కృతజ్ఞతలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ బ్యాంకు అభివృద్ధికి కృషి చేయాలని వారికి సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ నారాయణరెడ్డి, నాయకులు మోహన్‌రెడ్డి, మంజునాథ్‌రెడ్డి, మనోజ్, ప్రకాష్‌రెడ్డి, చౌడప్ప, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డిని కలసిన కూడేరు సొసైటీ బ్యాంకు అధ్యక్షుడు, డైరెక్టర్లు

తాగునీటి సమస్య పరిష్కరించాలి



మాట్లాడుతున్న ఎంపీపీ నారాయణరెడ్డి

ఉరవకొండ(కూడేరు): గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ప్రజలకు సమాధానం చెప్పకపోతే ఎలా అంటూ జేఈ ఫాతిమాను పలువురు సభ్యులు ప్రశ్నించారు. మంగళవారం కూడేరు ఎంపీడీఓ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ నారాయణరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఎంపీటీసీ, సర్పంచ్‌లు డిమాండ్ చేశారు. ప్రతిసారీ సమావేశాలకు సంబంధింత మండలస్థాయి అధికారులు రాకుండా కిందిస్థాయి అధికారులు వస్తున్నారని, అలాంటప్పుడు సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయన్నారు. ఉపాధి పథకానికి సంబంధించి గ్రామాల్లో సభలు నిర్వహించినా సర్పంచ్‌లకు కనీస సమాచారం ఇవ్వడం లేదని, సమావేశాలు పూర్తి అయిన తరువాత ఏపీఓ తులసీదాస్ సర్పంచ్ సంతకాలు పెట్టించుకుంటున్నారన్నారు. వైస్ ఎంపీపీలు దేవా, సుబ్బమ్మ, ఎంపీడీఓ ఎంకె బాషా, తహసీల్దార్ సక్సేనా, కోఆప్షన్ సభ్యుడు సర్దాంఆలీ పాల్గొన్నారు.

కరోనా లక్షణాలుంటే నిర్లక్ష్యం చేయొద్దు

ఉరవకొండ: దగ్గు, జ్వరం తలనొప్పి లాంటి లక్షణాలు ఉన్న వారు వెంటనే వైద్యున్ని సంప్రదించాలని ఎన్ఎస్ఎస్ విద్యార్థులు అవగాహన కల్పించారు. మంగళవారం మండలంలోని బూదగవి గ్రామంలో మహాత్మ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా కోవిడ్‌పై అవగాహన ర్యాలీతో పాటు ఇంటింటికీ వెళ్లి జ్వరం, దగ్గు, జలుబు ఉన్న వారి వివరాలు సేకరించారు. ప్రిన్సిపాల్ బసవరాజు ఏఓ కె.కె. ప్రసాద్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు సత్యనారాయణ, ఇషాక్ పాల్గొన్నారు.

కూలీల సంఖ్య పెంచేలా చర్యలు

ఉరవకొండ: మండల వ్యాప్తంగా ఉపాధి పనులు చురుగ్గా సాగుతున్నాయని, కూలీల హాజరు శాతం వంద శాతం నమోదయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఏపీఓ విమల తెలిపారు. మంగళవారం పట్టణ శివారులోని చాబాల, హోతూరు రహదారిలోని పొలాల్లో జరుగుతున్న ఉపాధి పనులను ఆమె పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 5,000 మంది కూలీలకు పనులు కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ప్రస్తుతం 2,485 మంది కూలీలు హాజరవుతున్నారన్నారు.

పల్లె వెలుగు సర్వీసు ప్రారంభం

కళ్యాణదుర్గం: కళ్యాణదుర్గం ఆర్టీసీ డిపో నుంచి కణేకల్లుకు పల్లె వెలుగు బస్సు సర్వీసును ప్రారంభించినట్లు డిపో మేనేజర్ రామచంద్ర తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. విద్యార్థులు, ప్రజల సౌకర్యార్థం ఈ సర్వీసును ప్రారంభించామన్నారు. ఉదయం 6.45 గంటలకు బస్సు ప్రారంభమవుతుందన్నారు. ఆర్టీసీ సేవలను ప్రయాణికులు వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

వజ్రకరూరు: అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఎంపీడీఓ శ్రీనివాసులు సూచించారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఇళ్ల నిర్మాణాలు, గ్రామ సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, వెల్‌నెస్, గడప గడపకూ మన ప్రభుత్వం కింద మంజూరు పనులు తదితర వాటిపై సమీక్ష నిర్వహించారు. అనంతరం ఎంపీడీఓ మాట్లాడుతూ పేదలకు సొంతింటి కలను నెరవేర్చాలన్న సంకల్పంతో చేపట్టిన ఇళ్ల నిర్మాణాలను గడువులోపు పూర్తి చేయాలన్నారు. లబ్ధిదారులను ప్రోత్సహించి ఇళ్లు పూర్తి చేసేలా చూడాలన్నారు.గ్రామ సచివాలయలు, రైతు భరోసా కేంద్రాల నిర్మాణ ప నులు త్వరితగతిన పూర్తి చేసేలా చూడాలన్నారు కార్యక్రమంలో మండల ఇంజినీర్ మణిభూషన్, ఇంజనీరింగ్ అసిస్టెం ట్లు పాల్గొన్నారు.

పౌష్టికాహారం తప్పనిసరి

కళ్యాణదుర్గం: చిన్నారులకు పౌష్టికాహారం తప్పనిసరిగా ఇవ్వాలని డాక్టర్ విజయేంద్ర అన్నారు. మండలంలోని బోరంపల్లి ఎస్సీ కాలనీలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారుల బరువు, ఎత్తులను పరిశీలించారు. అనంతరం పౌష్టికాహారంపై లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు గ్రామంలో ఏర్పాటు చేసిన 104 వైద్య సేవల వాహనంలో పలువురికి వైద్య పరీక్షలు చేసి మందులను అందజేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎం సరోజ, మహిళా పోలీసు ముత్యాలమ్మ, అంగన్వాడీ కార్యకర్త శకుంతల, హెల్పర్ అంజలి, ఆశా వర్కర్ పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

కాలవా.. పైసా నిధులైనా తెచ్చావా?



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న విప్ కాపు రామచంద్రారెడ్డి

రాయదుర్గం: టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు కాలవ శ్రీనివాసులు మంత్రిగా ఉండే సమయాన కంత్రీ పనులకే పెద్దపీట వేశాడని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ఘాటుగా విమర్శించారు. మంగళవారం పట్టణంలోని రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహంలో వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, మార్కెట్‌యార్డ్ చైర్మన్ భోజరాజ్‌నాయక్, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాస్‌యాదవ్‌తో కలసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. విప్ మాట్లాడుతూ గుమ్మఘట్ట మండలం గోనబావి వద్ద జ్యోతిరామ్‌పూలే గురుకుల బాలికల పాఠశాల నిర్మాణానికి టీడీపీ హయాంలో రూ.24 కోట్లు మంజూరు చేశామని లెక్కలు చెప్పే కాలువ.. పైసా నిధులైనా తెచ్చాడా..? అంటూ నిలదీశారు. పనులకంటే ముందే పది శాతం మేర పర్సెంటేజీలు దండుకుని కాంట్రాక్టర్‌ను సర్వనాశనం చేసిన నీచ బతుకు కాలవదని ధ్వజమెత్తారు. కాంట్రాక్టర్ ఐపీ పెట్టి వెళ్లాడని, ఇందుకు కారణమైన కాలువను ప్రజలు నిలదీయాలన్నారు.

రూ.11.11 కోట్ల నిధులిచ్చాం..

వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక నాలుగు విడుతల్లో పాఠశాలల నిర్మాణానికి రూ.11.11 కోట్ల నిధులను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విడుదల చేశారని విప్ కాపు తేదీల సహా వివరించారు. ఆఖరకు రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహం పూర్తయినట్టు శిలాఫలకాలు కాలువ పెడితే.. ఆ బిల్లులు కూడా తమ ప్రభుత్వం ఇచ్చిందని వివరించారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా దిగిపోయేనాటికి రాష్ట్ర ఖజానా రూ.100 కోట్లు ఉంటే, శాంక్షన్లు మాత్రం రూ.లక్ష కోట్లకు పైగా ఎలా ఇస్తారని విప్ ధజమెత్తారు. టీడీపీ జాతీయ కార్యదర్శిలోకేష్ తలపెట్టిన పాదయాత్రలో సెల్ఫీ తీయించుకుంటే రూ.500 ఇస్తారనే ప్రచారం పెద్ద ఎత్తున జరుగుతోందన్నారు. ఆ పప్పు నాయుడు కూడా హైదరాబాద్ తన తండ్రే కట్టారని, ప్రాజెక్టులు, రోడ్లన్ని మా బాబే వేశాడని సెల్ఫీలు తీసుకుని పోస్టులు పెడుతున్నాడన్నారు. ఆ నీచ దుస్థితిని కాపీ కొట్టిన కాలువ ప్రతి సోమవారం సెల్ఫీలు తీయించుకునే కుట్రలకు తెరలేపాడన్నారు. అలాంటి కార్యక్రమంలో భాగమే ఎంజేపీ పాఠశాల వద్దే తొలి సెల్ఫీ తీయించుకుని ప్రజల్లో అభాసు పాలయ్యాడన్నారు. కాలవ సెల్ఫీల బండారం బయటపెడతాని విప్ హెచ్చరించారు. ఎన్ని కుట్రలు పన్నినా 2024 ఎన్నికలే మీకు ఆఖరువనే విషయం గుర్తించుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డ్ వైస్ చైర్మన్ మేకల శ్రీనివాసులు, క్లాస్–1 కాంట్రాక్టర్ కొత్తపల్లి సత్యనారాయణరెడ్డి, కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జులు పాల్గొన్నారు.

దగాకోరుల మాటలు నమ్మి మోసపోవద్దు



సంక్షేమ పథకాల బ్రోచర్ అందజేస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి

రాయదుర్గం రూరల్: 'తప్పుడు పనులు చేసే దగాకోరుల మాటలు నమ్మి మోసపోవద్దు. మీ మంచి కోరి ఆర్థికంగా ఎదగడానికి ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్న వారిని మరవవద్దు' అని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. మండలంలోని కెంచానపల్లి లో జంగమ కార్పొరేషన్ డైరెక్టర్ పుష్పావతి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, జెడ్పీటీసీ మల్లికార్జున, సర్పంచ్ భారతితో కలిసి విప్ మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలు అందజేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలన్నారు. కల్లిబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత మాటమార్చే చంద్రబాబును, ప్రజల సంక్షేమం గురించి ఆలోచించకుండా రూ. కోట్లు జేబులు నింపుకున్న కాలవ శ్రీనివాసులను అస్సలు నమ్మవద్దన్నారు. రాయదుర్గం ఎమ్మెల్యే కాకముందు అప్పుల్లో ఉన్న కాలవ ప్రకృతి సంపదను కొల్లగొట్టి కోట్ల రూపాయలు దోచుకుని దాచుకున్నాడని విమర్శించారు. కార్యక్రమంలో వైస్ సర్పంచ్ శేఖర్, మండల కోఆప్షన్ సభ్యుడు దిలావర్ బాషా, సహకార సంఘం అధ్యక్షుడు భీమన్న, సచివాలయాల మండల కన్వీనర్ ధనుంజయ, ఎంపీటీసీ అరుణ్‌కుమార్, నాయకులు శివారెడ్డి, ఆంజనేయులు, గొల్ల శివప్ప, బుజ్జి, మురారి, హరి, పాండు , గంగాధర్ , గాజుల సూర్యప్రకాష్ , నారాయణ స్వామి, గాజుల మల్లికార్జున, మల్లికార్జున స్వామి, ఎంపీడీఓ కొండయ్య, ఎంఈఓ నాగమణి, ఏఈ బాలచంద్ర తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు గ్లాసుల పంపిణీ

మండలంలోని కెంచానపల్లి గ్రామం ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రాము అధ్యక్షతన సర్పంచ్ భారతి , పేరెంట్స్ కమిటీ చైర్మన్ వెంకటేశులు , ఎంఈఓ నాగమణి ఆధ్వర్యంలో విద్యార్థులకు రాగిజావ తాగడానికి జగనన్న గోరుముద్ద పథకం కింద గ్లాసులను మంగళవారం ప్రభుత్వ విప్ పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ అమ్మఒడి , జగనన్న గోరుముద్ద, విద్యాకానుక, విద్యాదీవెన , వసతి దీవెన , విదేశీ విద్య తదితర పథకాల ద్వారా పేదింటి పిల్లల పెద్ద చదువులకు ముఖ్యమంత్రి వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారన్నారు. అనంతరం రాగిజావను విద్యార్థులకు పంపిణీ చేసి, తాను కూడా రుచి చూశారు. ఎంపీడీఓ కొండయ్య, జంగమ కార్పొరేషన్ డైరెక్టర్ పుష్పావతి తదితరులు పాల్గొన్నారు.

మహిళా పోలీసులకు ఉత్తమ అవార్డులు







అవార్డులు అందుకుంటున్న రమాదేవి (కళ్యాణదుర్గం), ఉమ (ఉరవకొండ), రేణుక (శెట్టూరు)

కళ్యాణదుర్గం/ఉరవకొండ/శెట్టూరు: గ్రామీణ మహిళా పోలీసులకు అరుదైన గౌరవం దక్కింది. జిల్లాకేంద్రంలోని పోలీసు కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో డీఐజీ అమ్మిరెడ్డి, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు చేతులమీదుగా ఉత్తమ పోలీసు అవార్డులను అందుకున్నారు. కళ్యాణదుర్గం మండలం చాపిరి గ్రామానికి చెందిన మహిళా పోలీసు రమాదేవి, ముద్దినాయనపల్లి మహిళా పోలీసు సలీలను అధికారులు అవార్డులతో సత్కరించారు. విధి నిర్వహణ పట్ల ఎంతో నిబద్ధతతో పనిచేశారని వారి సేవలను కొనియాడారు. అలాగే ఉరవకొండ మండలంలోని మోపిడి గ్రామ సచివాలయంలో మహిళా పోలీసుగా విధులు నిర్వహిస్తున్న ఉమా, శెట్టూరు మండలంలోని బచ్చేహళ్లి మహిళా పోలీస్ రేణుక ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు.